# మార్నాల పండగ

రేత్తిరి అంత లెక్క పొద్దుపోయినా దురగప్ప కుమ్మరి గుడిసెలో అయిదం పెపింతె యింకా అట్టనే కాల్తా వుంది.

రంయ్ రంయ్ మంటా గిర్గిరా తిరిగే కుమ్మరిసాన కుయ్‌కుయ్‌మన కూత లేత్తా తిరగటంలా. సుగసురా కుమ్మరిసానను గిరగిరా, సల్లసల్లటి బంకమట్టిని తప్ తప్, సానపెట్టిన సన్న సేతులు లోపలంటా, పొట్టమీన, మెడలకాడా, తలల సుట్టూ సరిచి సరిది, ఒర సొరసగా కుండలన్నిటి కుదురుగా తీర్చటంలా.

కుమ్మరిసానకు సరసనే కుమ్మరి దురగప్ప కూకుని, నీలలో తడిపి వుండ బంకమట్టి కల్లి నిలకడగా సూత్తా, ఆలోసెన్లో పడ్డాడు ఎప్పాట్నించో.

తెల్లారిం దండే–మార్నాల పండగ.

'అలిగి పుట్టింటికి–లగెత్తుకెల్లింది పెల్లాం తిరపతమ్మ. పండగకి ఒచ్చే మడి సైతే యీయాల కెప్పడో రాల్చిందేగా! యింకేం ఒచ్చుద్దీ! తనమీన అలిగింది. తెల్చో తెలవకో నిందలాడిందే అనుకో. తను ఎదవగా బుద్ధి తక్కువ పని జేసింది కూడా తప్పేగా! ముంగల తప్పు తప్పే. బలివింలాడి తీసుకురాటానికి దానంతట అది రాదని తెల్చికూడా తను ఎల్లలా! తనూ బిగదీసి కూకుండాడు. ఎందుకనీ? ఒకిదంగా ముంగల తప్పు తనకాడుండా అంతకి మిగులుగానే తన్ను ఎదవకన్న కనాకట్టంగా–యీసంగా కట్టేసింది. పెల్లాం ఒచ్చినాల్టిమించీ తను తాగుడు మానుకుండాడు. ఎంత కట్టమ్మీన మానిందీ దానికి తెల్చా? పెల్లామ్మి నుండే బెమతేగా తన్నిట్టా జేసిందీ? మరి యింత యవారం జరిగితే అదేవన్నా సూడగలిగిందా? లేదు. మరి యీల బాగుండకనే ఆ రోజున ఒకల్లిద్దరి బలంతమ్మీన ఒల్లు తెలవకుండా తెగదాగి యింటి కొచ్చాడు తను.

'నువు తాగి ఎగిర్నా, యిట్టాటి సెండాల ప్పన్లకు పాల్చడ్తావని నే నెప్పుడూ అనుకోలా!' అంది.

అంత పొద్దుపోయినా తనకోసం కాసుక్కూకోటానికి కారనం వుండే సేసింది.

తనేం మాటాడలా.

'ఆడకూతురు సొమ్మెత్తికెల్లి తాగుడుకు బోసే మొగాళ్లతో ఏ ఆడది మటుకు పెల్లావుంకు మల్లే వుంటదీ? నా కాసుల్దండ ఏం జేశా?'

'నువు మాట్లాడేదేందో నాకు తెలవదు. నేనయితే బుద్ధిపూర్వకంగా తాగా

లని మటుకు తాగలా. అది నీకు తెల్సిన యిసయవే!' వుంద యవారవేందో సెప్పాడు తను.

'తాగుబోతు మడుసులకు కూసేదీ సేసేదీ ఎట్ట తెల్సుద్దీ? నీ తాగుడూ తందనాలకుగాను యీడేం దండలు కట్టు కుక్కాకోలా! మా అమ్మ పెట్టిన దండ నాకొక్కటే. అది యియ్యాల నీ పాల్ట పడ్డది. యింత దురమారగం జరుగుద్దని నాకు మటుకేం తెల్సుద్దీ?'

'యిదిగో, నువు దండలు గిండ లంటున్నావు. నీ దండల్తో ఏ ఎదవకేం పని పట్టలా. మాటలు మటుకు జార్నీమాక!'

'ఆడ గూతురు యిట్టాటి పన్లెప్పుడూ సెయదు. నువు అంతకన్నా ముద నష్టకం. ఆ మొగాలు అప్పుడే తెలుత్తయి!'

'తెలుత్తయిగానీ, నీకు మల్లే కరువుకు సచ్చే యిడింబి రకానికి సేసినా తప్పులా—'

'నువో? గటోత్కచుడి ముత్తాత కొడుకు రాచ్చసుడివి! మడుసుల్లో యిట్టాటోళ్ళ మాకెప్పుడూ తగల్లా! యియ్యాల్టికి నువు జతపడ్డావు. కాసుల్దండ ఎత్తికెల్లి తాగొచ్చా వంటం దేనికీ? తెల్లారి నా మెడిరగదీసి నమిలి మింగవంటా? యిట్టాటి మొగడు దొరక్కబోతాడనే ఎన్నో దండాలు పెట్టుకుండా నాగారు బొమ్మ తల్లికి. యియ్యాల్టికి నీ పున్నెవాం అంటా గెట్టు తెగి నేను తడుత్తుండది. యిగ సాల్లూ? నా కాసులన్నీ నువే ఆరాయించుకు బతుకు!-' పెడీల్మని తలుపు మొగానగొట్టి ఎల్లింది యాడికో.

అసలు జరిగిందేందో మరసనాటిగ్గాని తనకు వయినంగా తెలవలా.

కాసుల్దండ యాడో పారేసుకుని ఒల్లు తెలవకుండా ఎత్తిబోసి - లగెత్తు కెల్లింది! అమ్మకాడ కూకుని సాదించాల గావాల్ను! ఒకేల తను తాగుండాడే అనుకో. తాగుండాడ్తో ఆడగూతురు అటనేనా సెయ్యాల్చిందీ? కాసుల్దండ కతే వయిందో ఆ బగమంతుడికే తెలవాలగానీ, తనుమటుకు అన్ని మాటలుపడి ఎల్లి బతిమిలాడి తీసుకొచ్చుకోను రోసం వుండక్కర్లా?-తెల్లార్తే పండగ. ఎట్టనబ్బా? పానీ, పండగ సాకుతో నన్నా ఒత్తే ఎవురేవంటారూ-యిగ నేం ఒచ్చుద్దీ? పండగ పూట ఎటనబ్బా ఒంటిగా-ఆ బగమంతుడే వుండాడు అన్నిటికీ-' లెగిసి, తడిపి పెట్టిన బంకమట్టిని ముద్దలు సేత్తా వుండాడు దురగప్ప, సే సేది ఎట్టా ఏదయిందీ తెలవకుండా.

అమ్మ యింటో తిరపతమ్మ—

'తెల్లార్తేపండగే? ఇగ నేం వత్తాడూ? ఎవురేంవన్నారనీ ఇన్నాల్దాకా

నన్నీడ కూకో బెట్టడం? నిన్ను సూత్తే నాకెంతో ఇట్టవేఁ! అని ఎట్టాటి సనువుఁతో మురిపిచ్చేవోడూ? అంత యిట్టంగుండేవా డెపుడూ యింత కాలం బాద పెట్టడు, ఏ ఆడగూతుర్నీ. ఏది ఎట్టాటిదయిందీ నాకేం తెలవదుగందా! పానీ, కాసుల్దండ కావాలంటే నే నేం కాదఁటానా ?- అట్టాటి సాటుపన్లు దేనికి? అఁత లావు తాగుడు తాక్కబోతే సత్తారా జనం? ఎఁతో మనసుమీన కాసుల్దండ సేపిచ్చింది నాకు మామ్మ. అమ్మకు తెలుత్తే? వూళ్లోవోరఁటా తిరపతమ్మ మొగుడు, పెళ్లాం కాసులమ్ముకుని తాగుతుంనాడని పుల్లితాకులు కట్టే దెవురికి? ఎట్టాటి అల్లుణ్ణి సంపాయించిందే, ఏనాడో సేసుకోవాలగాని! అని పొరిగిళ్ళో రంటుంటే, మురిసిన మురవటానికి అమ్మ కెట్టుంటదీ? పచ్చిని కాకబోతే ఎవుర్ని సాదియనూ యీడకు లగెత్తు కొచ్చిందీ? ఎట్టనో యిప్పటిదాకా గుట్టుగా వుండదిగాని, తెల్లారి పండగ నాడు అల్లుడేడని ఆరీరు అడగరూ? కాసులు ఎత్తికెల్లాడని రగిలి ఏమ్మాటలన్నానో! మొదులు ముంగల తనెందుకు తాగి రావాలా? ఇడింబని నన్నెందుకనాలా? మామ్మ పెట్టిన సొమ్ము మీన తన కేం అక్కుండదీ? అక్కుండా అమ్ముకుని తాగమన్నారా? సాటుసాట్న తాగుతుండ మడ్చికి యింత కరుజుగ్గాను డబ్బు యాణ్ణుంచి ఒత్తుండట్టూ? సేసిన అప్పంతా తీర వక్కర్లా మరీ! ఎప్పుడో తెలవకుండా తీసుకుని-ఎప్పుడో దేనికీ? అంతక్కుఁదటి దినం మట్టి గలిపి తలకు పోసుకోబోతా, లోన గూట్లో లక్కపిడతలో దండ దాయలా? యిగ నేం సందు అగుపిత్తుంటే? ఈ పకారం తిరుగుతుంటే, ఏ ఆడగూతురూ ఎట్ట బిరిచ్చుద్దీ? ఇడింబినంట! మళ్లీ తిరిగి అన్నారంటే అనరూ? నాకు మటు కేం పట్టిందీ! నేనీడే కూకుంటా. యవారం ఎట్టొచ్చుద్దో సూత్తాగా. అయ్యో! ఎంత బెవఁ, నేనంటే! నంగనాసి!—'

దబదబ తలుపు కొడ్తుండా రెవురో. 'పానం దీసి రాలేదుగందా-అమ్మ యాడికిబోయిందో-ఎట నబ్బా-' ఎల్లి సల్లగా తలుపు తెరిసేతలికి-గబాల్న తలుపు యిరగదోసుకుంటా ఒచ్చి ముంగల నిలబడ్డాడు రొప్పుతా-సెర్లో తెప్ప మునిగినట్టు, కాళ్ళు బూవిఁలోకి గుంజుకబోతుండయి తిరపతమ్మకు.

'యిదుగో నీకాసులు! బంకమట్టిలో బద్రంగా తడిబెట్టుకుఁడావు. పాపం, కాసులు కాసులంటా కలవరిత్తా ఎంత సిక్కిబొయ్యావ్? తాడు దెగి మట్టిలో ఓటోటిగా పడుండయి నీ ధర్మమంటా!'

దిమ్మరబోయి నిలబడ్డది తిరపతమ్మ కళ్ళార్పుకుంటా.